RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 220 శుక్రవారం, ఆగస్టు 21, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

## అడకత్తెరలో కేంద్రం: వరుస దెబ్బలు

# వెన్ను చూపక తప్పట్లేదు..!!

**న్యూఢిల్లీ :** ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వానికి ఏదీ కలిసి రావట్లేదు. ఒకదాని వెంట వరుస దెబ్బలు తగులుతున్నాయి. కొన్ని కీలక విషయాల్లో చేతులు కాల్చుకోవాల్సి వస్తోంది. మొన్నటికి కాక్రోచ్ జనత పార్టీ ధాటికి ఏకంగా కేంద్ర మంత్రే రాజీనామా చేయాల్సొచ్చింది. దాని నుంచి తేరుకోకముందే.. బీహార్ లోని బాంకీపూర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో చేతు అనుభవాన్ని చవి చూసింది. సాక్షాత్.. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడే ఖాళీ చేసిన ఈ కంచుకోటను నిలబెట్టుకోలేకపోయింది. 2010 నుంచి ఏకచ్ఛత్రాధిపత్యాన్ని వహిస్తూ వచ్చిన ఈ నియోజకవర్గాన్ని బంగారం పళ్లెంలో పెట్టి మరీ జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ చేతిలో పెట్టింది



కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏకు నాయకత్వాన్ని వహిస్తోన్న బీజేపీ. ఈ వరుస ఘటనల నేపథ్యంలో మడమ తిప్పక తప్పని పరిస్థితిని ఎదుర్కొంటోంది. కులం, విద్యార్థులకు సంబంధించిన కొన్ని కీలక అంశాలను పునఃసమీక్షించుకుంటోండటం దీనికి నిదర్శనం. దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్శిటీలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్ష నిరోధానికి తీసుకొచ్చిన నూతన యూజీసీ మార్గదర్శకాలను పునఃసమీక్షించుకోనుంది కేంద్రం. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టుకు సైతం తెలియజేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని త్రిసభ్య ధర్మాసనానికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అధికారికంగా సమాచారం ఇచ్చారు.

యూజీసీ మార్గదర్శకాలను పునఃసమీక్షించుకోవడం అనేది.. కేంద్రానికి గట్టి ఎదురుదెబ్బే.

## బలమైన రాష్ట్రాలే..

# మరింత బలమైన భారత్‌కి పునాది

### : సీఎం విజయ్



**చెన్నై, ఆగస్టు 20:** 'బలమైన రాష్ట్రాలే.. మరింత బలమైన భారతదేశానికి పునాది' అని తమిళనాడు సీఎం విజయ్ అభివర్ణించారు. గురువారం తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సీఎంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తమిళనాడు సీఎం విజయ్ మాట్లాడుతూ పలు కీలక అంశాలు లేవనెత్తారు. సహకార సమాఖ్య విధానమే దేశ బలానికి పునాది అని వ్యాఖ్యానించారు. కేంద్రం - రాష్ట్రాలు, రాష్ట్రాల మధ్య విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్టబద్ధ విధానాల ద్వారా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్‌పై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనాభా నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాల పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గకూడదని ఆయన స్పష్టం చేశారు.

## క్రమశిక్షణ కమిటీకి లేఖ రాయనున్న కొండా సురేఖ..

# కూతురిని సమర్థిస్తారా?



**హైదరాబాద్, ఆగస్టు 20:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ లేఖ రాయ నున్నారు. ఈరోజు (గురువారం) సాయంత్రం లేఖ ద్వారా వివరణ ఇవ్వనున్నారు. నిన్న (బుధవారం) సీఎం రేవంత్ రెడ్డిపై సుస్మిత.. తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న క్రమశిక్షణ కమిటీ.. కొండా సుస్మిత పటేల్‌కు కాంగ్రెస్ సభ్యత్వం లేకపోవడంతో సురేఖకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. గతంలోనూ సీఎంపై సుస్మిత అనుచిత వ్యాఖ్యలు చేయగా.. కూతురి తరఫున సీఎంకు కొండా సురేఖ క్షమాపణ చెప్పిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో తాజా వ్యాఖ్యలపై.. క్రమశిక్షణ కమిటీకి ఇచ్చే వివరణలో మంత్రి ఎలాంటి అంశా లను ప్రస్తావిస్తారన్న దానిపై నెలకొన్న ఉత్కంఠ నెలకొంది. కూతురి వాఖ్యలను సమర్థిస్తారా? వ్యతిరేకిస్తారా అనేది తెలియాల్సి ఉంది. లేదంటే కూతురు చేసిన వాఖ్యలను ప్రస్తావించకుండా పరకాల అంశాన్ని లేవనెత్తుతారా అనే సస్పెన్స్ కొనసాగుతోంది.

## రైతుల భూ సమస్యలకు

# భూ భారతి పరిష్కారం

### : మంత్రి పొంగులేటి

**ఖమ్మం, ఆగస్టు 20:** జిల్లాలోని సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో భూ రీ-సర్వేపై నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని మొత్తం ఏడు గ్రామాల్లో భూ భారతి కార్యక్రమం కింద భూ సర్వే ప్రారంభమైనట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూమి లేకపోయినా బోగస్ పాస్‌పుస్తకాలు సృష్టించి రైతుబంధు నిధులు స్వాహా చేసిన ఘటనలు ఉన్నాయని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు భద్రత కల్పించడమే



లక్ష్యంగా భూ భారతి ద్వారా సర్వే చేపడుతున్నామని స్పష్టం చేశారు. తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 70 గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నామని, ప్రతి ఆరు నెలలకు 70 గ్రామాల చొప్పున సర్వే కొనసాగించి ఏడాదిన్నర కాలంలో ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. సర్వే ప్రక్రియలో రెవెన్యూ అధికారులు నిరంతరం కష్టపడుతున్నారని.. పూర్తయిన భూ వివరాలను కంప్యూటరీకరణ చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. భూ భారతి చట్టాన్ని రైతులకు ఉపయోగపడేలా రూపొందించామని, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ధరణి వ్యవస్థలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, వాటికి స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. రంగులు వేరైనా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనంటూ రెండు పార్టీల మధ్య ఉన్న రాజకీయ బంధాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి సంఘీబావం ప్రకటిస్తున్నా..

# అన్ని విధాలుగా అండగా బీఆర్ఎస్ పార్టీ

### : కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 20:** పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసేలా కాంగ్రెస్ సర్కార్ జీవో 97 తీసుకు రాగా.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కొనసాగుతున్న విషయం తెలిసిందే. జీవో 97కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యా ప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు చేస్తున్న పోరా టానికి ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్వీ మద్దతుగా నిలిచి ఆందోళనల్లో పాల్గొంటుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు, వారితో బీఆర్ఎస్వీ కలిసి చేస్తున్నపోరాటానికి పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నట్టు ట్వీట్ చేశారు. విద్యార్థుల ఆందోళనకు సంబంధించిన వీడియోను ట్యాగ్ చేస్తూ.. రేవంత్ ప్రభుత్వం తీసుకున్న ఈ తప్పుడు నిర్ణయం వల్ల వేలాదిమంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందన్నారు. శాంతియుతంగా నిరసనను తెలుపుతున్న విద్యార్థుల మీద కొన్ని చోట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించిన దృశ్యాలు నన్ను కలచివేశాయి. విద్యార్థుల హక్కులను కాలరాయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా..

## తెలంగాణలో సెక్షన్ 22 పై రాహుల్‌కు హరీశ్ లేఖ..

# కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, ఆగస్టు 20:** తెలంగాణలో సెక్షన్ 22ఏ దుర్వినియోగం అవుతోందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ రాశారు. రెవెన్యూ శాఖలో అడ్డగోలు అవినీతి జరుగుతోందని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటోన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సెక్షన్ 22ఏ అనేది నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ ఆపడానికి తెచ్చిన చట్టమని.. ప్రైవేటు ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టించి వసూళ్లకు పాల్పడటానికి కాదని వెల్లడించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను



ఏకపక్షంగా 22ఏ జాబితాలో పెడుతూ వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల రాకెట్ నడుస్తోందని, నిషేధిత జాబి తా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు మార్కెట్ విలువలో ఏకంగా 30% కమీషన్లు డిమాండ్ చేస్తున్నారంటూ హరీశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. యాదాద్రి జిల్లాలో 40వేల ఎకరాలను 22ఏ లో పెట్టారని నాలుగు నెలల క్రితమే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా చెప్పినా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఓఆర్ఆర్ చుట్టుపక్కల భూములపై వివాదాలు సృష్టించి.. రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్‌కు ఇవ్వాలని యజమానులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారన్నారు. రెవెన్యూ శాఖలో ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ఇంత కుంభకోణం జరుగుతున్నా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.

# అసెంబ్లీకి రాకుండా పారిపోతున్న జగన్

### మంత్రి లోకేశ్

**అమరావతి, ఆగస్టు 20:** ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించే పరీక్షల వ్యవస్థపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అవగాహన లేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి లోకేశ్ గురువారం కౌంటర్ ఇచ్చారు. ఏపీపీఎస్సీ, డీఎస్సీ రెండూ ఒకటే అనుకుంటున్నారా? అంటూ వైసీపీ అధినేతపై మండిపడ్డారు. ాాాాజ అంటే ఏమిటో, ఱాజ అంటే ఏమిటో జగన్‌కు తెలియదంటూ వ్యంగ్యంగా అన్నారు. ఈ రెండు పరీక్షలను ఒకే గాటిన కట్టడం, ఒకటే అనుకోవడం జగన్ అవగాహన స్థాయిని తెలియజేస్తుంటూ ఎద్దేవా చేశారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించ లేదని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు డీఎస్సీ నిర్వహించ లేకపోయారు.. ప్రస్తుతం అసెంబ్లీలో చర్చకు రాకుండా పారిపోతున్నారంటూ జగన్‌కు చురకలంటించారు





పరీక్షల వ్యవస్థపై అవగాహన లేని వ్యక్తి ఇప్పుడు ప్రశ్నలు లేవనెత్తుతున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేశ్ నిప్పులు చెరిగారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ మధ్య తేడా తెలియని వైఎస్ జగన్‌కు పరీక్షలపై మాట్లాడే అర్హత ఉందా? అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా వేదికగా జగన్‌కు కౌంటర్ ఇచ్చారు.

## ఇరాన్‌కి సహాయం చేస్తే..

# ఆర్థిక మూల్యం తప్పదు

### :డొనాల్డ్ ట్రంప్



**అమెరికా:** కొంతకాలం నుంచి ఇరాన్, అమెరికా మధ్య యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. వాటిని తగ్గించేందుకు మధ్య మధ్యలో శాంతి చర్చలు జరిగినప్పటికీ అవి సఫలం కాలేదు. ఇదే సమయంలో ఇరాన్, అమెరికా దేశాలు పరస్పరం హెచ్చరికలు చేసుకుంటున్నాయి. తాజాగా ఇరాన్ మిత్ర దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఆ దేశానికి సహయం చేస్తే.. భారీగా ఆర్థిక మూల్యం తప్పదని స్పష్టం చేశారు. ఇరాన్‌కు సహాయం చేసే కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని దాని మిత్రదేశాలకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ' నా కంటే గొప్ప ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు నాకంటే గొప్ప అవకాశాన్ని మరెవరూ ఇవ్వలేదు. దాన్ని వారు సద్వినియోగం చేసుకోలేదు. అందుకే నేను ఏ దేశంపైనా కూడా ఇప్పటి వరకు చేపట్టిని అత్యంత కఠిన ఆర్థిక చర్యలు తీసుకుంటున్నాను. దీంతో ఇరాన్ ఊహించని స్థాయిలో ఏకాకిగా మారుతుంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్ లో పేర్కొన్నారు. 'ఏ దేశమైనా తమ ఆర్థిక సంస్థలు, వ్యాపారాలు, విమానాశ్రయాలు లేదా ప్రభుత్వ సంస్థల ద్వారా పరిణామాలను ఎదుర్కోక తప్పదు.

# సర్పంచ్ భర్త దౌర్జన్యం

- చోద్యం చూస్తున్న అధికారులు..
- దళిత కార్మికుడిపై బెదిరింపులు.. అధికారుల వత్తాసు..
- సర్పంచ్ భర్త తీరుపై మండిపడ్డ ఎమ్మార్పీఎస్ నాయకులు



**పూడూరు, ఆగస్టు 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** గ్రామ పంచాయతీకి ఏ అధికారిక పదవీ లేని వెంకటేష్, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచ్ అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుని షాడో సర్పంచ్‌లా ప్రవర్తించడాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. అసలు నీకు ఏ అధికారం ఉందని ఒక దళిత కార్మికుడిని విధులకు రానీయకుండా అడ్డుకుంటున్నావు ఏ అర్హతతో బెదిరింపులకు పాల్పడుతున్నావు' అంటూ వెంకటేష్ తీరుపై నాయకులు నిప్పులు చెరిగిన మండల ఎంఆర్పిఎస్ నాయకులు, గురువారం పద్మశ్రీ పురస్కార గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా పూడూరు మండలం తుర్కాఎంకేపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గురువారం పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుడిగా, ట్రాక్టర్ డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మాల నర్సింలు, ను అక్రమంగా పని నుంచి తొలగించిన ఉదంతంపై ఎమ్మార్పీఎస్ బృందం తీవ్ర స్థాయిలో స్పందించి ఒది.బాది, తుడిని కలిసి సంఘటన వివరాలను నాయ కులు అడిగి తెలుసుకు న్నారు. ఈ సంద ర్భంగా నర్సింలు ఆవేదన వ్యక్తం చేస్తూ.. "నేను దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని కావడం వల్లే నాపై కక్ష పూరితంగా వ్యవహరించా రు. ఎలాంటి నోటీసు ఇవ్వకు ండా, తప్పు చేయకపోయినా నన్ను విధులకు రావొద్దని చెప్పారు" అని తెలిపాడు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మంజుల కాకుండా, ఎలాంటి అధికారిక హోదా లేని ఆమె భర్త పి. వెంకటేష్ ముదిరాజ్ పంచాయతీలో షాడో సర్పంచ్‌లా పూర్తి అధికారం చెలాయిస్తున్నారని గ్రామ స్తులు సైతం ఆరోపించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఏ పని కావాలన్నా సర్పంచ్ భర్త జోక్యం చేసుకోవడం, తన పరిధి దాటి ప్రవర్తించడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. వివిధ పనుల నిమిత్తం పంచా యతీ కార్యాలయానికి వచ్చిన నరసింహులు భార్యపై కూడా సర్పంచ్ భర్త అత్యంత దురుసుగా ప్రవర్తించి, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అవమానించారని గ్రామస్తులు అభ్యం తరం వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎలాంటి పదవి లేని వ్యక్తి పంచాయతీ పాలనలో జోక్యం చేసుకోవడం, కార్మికులను, స్థానిక ప్రజలను బెదిరింపులకు గురిచేయడం చట్టవిరుద్ధమని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ భర్త వెంకటేష్ ప్రవర్తనపై, ఆయన అహంకార పూరిత వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ?ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సర్పంచ్ దంపతులను తీవ్రంగా హెచ్చరిం చింది. అక్రమంగా తొలగించిన పారిశుద్ధ్య కార్మికుడు నర్సింలు ను తక్షణమే తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. పంచాయతీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేద దళితుల కడుపు కొడితే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూడూరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్న సర్పంచ్ భర్తపై అధికారులకు ఫిర్యాదు చేసి తగిన పాఠం చెబుతామని హెచ్చరించారు. ?గ్రామంలో సేకరించిన పూర్తి ఆధారాలు, సర్పంచ్ భర్త అక్రమాల వివరాలను ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, వికారాబాద్ జిల్లా ఇన్చార్జ్ కట్టగల ప్రశాంత్ మాదిగ దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు. జిల్లా నాయకత్వంతో చర్చించి తదుపరి పోరాట కార్యచరణ ప్రకటిస్తామని వెల్లడించారు.

**సర్పంచ్ భర్తకు కొమ్ముకాస్తున్న మండల అధికారులు**

ఈ ఘటన చోటుచేసుకున్న అనంతరం గ్రామంలో పరిస్థితిని, ఘటన వివరాలను విచారించేందుకు వచ్చిన మండల అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయా నికి చేరుకున్నారు. అయితే, విచారణ పేరుతో వచ్చిన అధికారులు బాధితుడి ఆవేదనను గానీ, గ్రామంలోని స్థానికుల అభిప్రాయాలను గానీ ఏమాత్రం పట్టించుకోలేదు. కేవలం గ్రామపంచా యతీ కార్యాలయంలో కూర్చుని, ఎలాంటి అధికారిక హోదా లేని సర్పంచ్ భర్త పి. వెంకటేష్ ముదిరాజ్‌తోనే సుదీర్ఘంగా మాట్లాడారని బాధితుడు ఆరోపిస్తున్నాడు. విచారణను నిష్పక్షపాతంగా చేపట్టి తనకు న్యాయం చేయాల్సిన అధికారులు, సర్పంచ్ భర్తతో మాట్లాడి గుట్టుచప్పుడు కాకుండా అక్కడి నుంచి వెళ్లిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పొంతన లేని సమాధానాలు... అధికారుల సమాధాన దాటవేత**

సర్పంచ్ భర్త చెప్పిన మాటలకే ప్రాధాన్య మిచ్చి, బాధితుడికి తీవ్ర అన్యాయం జరిగేలా మండల అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. "అసలు విచారణలో ఏమైంది కార్మికుడిని ఎందుకు తొలగించారు దీనిపై ఏం చర్యలు తీసుకుంటున్నారు' అని గ్రామస్తులు, బాధితుడు మండలాధికారులను ప్రశ్నిస్తే... వారు ఏమాత్రం స్పష్టత ఇవ్వకుండా, నెపాన్ని ఒకరిపై ఒకరు నెట్టేస్తూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని మండిపడుతు న్నారు. మండలాధికారులు సైతం సర్పంచ్ భర్తకు కొమ్ముకాస్తూ, ఆయన ఆధిపత్యానికి తలొగ్గి దళిత కార్మికుడి కడుపు కొట్టే చర్యలకు ప్రత్యక్షంగా సహకరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతు న్నారు. అధికారులు తమ తీరు మార్చుకోకుండా, సర్పంచ్ భర్త పక్షాన నిలిచి బాధితుడికి అన్యాయం చేస్తే.. అధికారుల తీరును సైతం నిరసిస్తూ మండల పరిషత్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో పూడూరు మండల ఇన్చార్జ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింత గింజ నరేష్ మాదిగ, మండల అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ, మండల సహాయ కార్యదర్శి ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో భారీగా పట్టుబడ్డ గంజాయి ముగ్గురి అరెస్ట్



**తాండూర్, ఆగస్టు 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయదారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నార్కోటిక్ చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. స్టార్ స్పోర్ట్స్ అధికారి అన్వర్ పాషా, వికారాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేంకు జిల్లావ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా ఆయన బృందం తాండూర్ టౌన్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ తో కలిసి తాండూర్ పట్టణంలోని విలియం మూన్ పాఠశాల మైదానం వద్ద ముగ్గురు వ్యక్తులు సంచులతో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న సంచులను నిశితంగా తనిఖీ చేయగా 1,260 గ్రాముల గంజాయి బయటపడింది. వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఆ ముగ్గురు నిందితులపై నార్కోటిక్ డ్రగ్స్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం వారిని న్యాయ స్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. ఈ తనిఖీల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తాండూర్ పట్టణ పోలీసులు పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ అనంతరం టాస్క్ ఫోర్స్ అధికారి అన్వర్ పాషా మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా ఆదేశాల మేరకు జిల్లాను మత్తు పదార్థాల రహితంగా మార్చేందుకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయదారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ?గంజాయి అమ్మకాలు, వినియోగం లేదా సరఫరాకు సంబంధించి ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తి రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. సమాజంలో మత్తు మహమ్మారిని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, ముఖ్యంగా యువత ఇటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# పాలిటెక్నిక్‌పై శక్తిపోటు

## రోడ్డెక్కిన విద్యార్థులు

- విద్యావ్యవస్థతో చెలగాటమాడొద్దు..
- నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల ఎస్ఎఫ్ఐ నాయకులు
- కోస్గిలో పాలిటెక్నిక్ కళాశాలల బంద్ విజయవంతం







**కోస్గి, ఆగస్టు 21( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కోస్గి మండల పాలిటెక్నిక్ కళాశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు పెద్ద ఎత్తున రహదారిపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ నారా యణపేట జిల్లా అధ్యక్షుడు ఏ. భాను ప్రసాద్, వికారాబాద్ సహాయ కార్యదర్శి సిహెచ్. అనిల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'శక్తి' విధానం వల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి, ప్రైవేటు యాజమాన్యాలకు లాభం చేకూర్చేలా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు.కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్లు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, వసతి గృహాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. అలాగే నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను తక్షణమే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల భవి ష్యత్తు కు భంగం కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం పునరాలోచించకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్ట డితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందో ళనలు ఉధృతం చేస్తామని హెచ్చ రించా రు.ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ నారా యణ పేట జిల్లా, కోస్గి మం డల కమిటీ ప్రతి నిధు లు, వివిధ విద్యా సంస్థల విద్యార్థి నాయకులు, పాలి టెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవో 97ను రద్దు చేయాలని

### పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా డిమాండ్




**షాద్‌నగర్, ఆగస్టు 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** తహసీల్దార్ కార్యాలయం ఎదుట పాలిటెక్నిక్ విద్యార్థులు శుక్రవారం భారీ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 97ను వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సహాయ తహసీల్దార్‌కు అందజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేలా ఉత్తర్వులు తీసుకురావడం సరైంది కాదని మండిపడ్డారు. నైపుణ్యాల పేరుతో పాలిటెక్నిక్ విద్యార్థులను కేవలం సాధారణ కార్మికులుగా చూసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రైల్వే, రక్షణ పరిశోధన సంస్థల వంటి ప్రభుత్వ రంగాలలో ఉద్యోగావకాశాలను తగ్గించే విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మహబూబాబాద్ పోలీసు అధికారి రఘుపతి రెడ్డిని తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించాలని, సాంకేతిక విద్యా రంగంపై ప్రభావం చూపే నూతన విధానాన్ని రద్దు చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, సిబ్బంది స్థానాలను వెంటనే భర్తీ చేయడంతో పాటు శాశ్వత భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని స్పష్టం చేశారు. విద్యార్థిని కావ్య శ్రీ మాట్లాడుతూ, నాలుగు రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని విద్యార్థి నాయకులు తేల్చిచెప్పారు.

## పరిగి లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

- దేశ వికాసానికి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం - జి. రామకృష్ణ రెడ్డి




**పరిగి, ఆగస్టు 21 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పరిగి పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. రామకృష్ణ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేశాన్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దడంలో రాజీవ్ గాంధీ అందించిన సేవలు అనితరసాధ్యమని నాయకులు పేర్కొన్నారు. సాంకేతికత, సమాచార రంగం, విద్య, యువజన సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థల బలోపేతానికి ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ సమగ్ర వికాసానికి బలమైన పునాదులు వేశాయని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, రాజీవ్ గాంధీ చూపిన ప్రగతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ కమల్, పరిగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట రాములు, దోమ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాంత కుమార్, దోమ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్ యాదవ రెడ్డి, పరిగి పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు పుల్లారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు యూసుఫ్, అయుబ్, ఆరిఫ్, ఎజాజ్, కోఆప్షన్ సభ్యుడు ఆనం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఫిరంగి వెంకట్రాంరెడ్డి, బండలింటి మైపాల్, సుల్తాన్, విట్టల్, ఆనంద్, నర్సింలు, అశోక్, వెంకటేష్, నాగరాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు రజితా రెడ్డి, లక్ష్మి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, విద్యార్థి విభాగం (ఎన్ఎస్‌యుఐ)ప్రతినిధిగణేష్‌తదితరులుపాల్గొ న్నారు.

## పరిగిలో ఘనంగా వనమహోత్సవం




**పరిగి, ఆగస్టు 21( తెలంగాణ దైలి న్యూస్ ):** పరిగి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుకుల రజిత వెంకటేష్ నేతృత్వంలో ఈ పచ్చదనం పెంపొందించే కార్యక్రమం జరిగి ంది.చైర్‌పర్సన్ స్వయంగా మొక్కలు నాటి, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంచడం ద్వారానే కాలుష్యాన్ని అదుపు చేసి, భావి తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మల్లేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఆర్పీలు, మహిళా నాయకురాళ్లు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికారాబాద్ బీజేపీ జిల్లా నాయకుల ఆత్మీయ సమ్మేళనం

తాండూరు, ఆగస్టు 21 ( తెలంగాణ డైలి న్యూస్ ) : బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా యు. రమేష్ కుమార్ నియమితులైన సందర్భంగా తాండూరు పట్టణంలోని ఆయన నివాసంలో జిల్లా నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్, పరిగి ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి మాటాడుతూ... "వికారాబాద్ జిల్లాలో భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు, పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తాం. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని విజయం



వైపు నడిపించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తంలోని డీఎన్ఏను పరిశీలించి క్యాన్సర్ వస్తుందో రాదో చెప్పేయవచ్చు సైంటిస్టుల పరిశోధన

యూఎస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఏంజెల్స్ (యూసీఎల్ఏ) పరిశోధకులు అభివృద్ధి చేసిన కొత్త రక్త పరీక్ష భవిష్యత్తులో క్యాన్సర్‌తోపాటు కాలేయ వ్యాధులు, అవయవాలకు జరిగిన నష్టాన్ని గుర్తించడంలో సహాయపడే అవకాశం ఉందని తాజా పరిశోధన సూచిస్తోంది. మిథైల్‌స్కాన్ ాగా పిలిచే ఈ పరీక్ష రక్తంలో తిరుగుతున్న సూక్ష్మమైన డీఎన్ఏ (ఐచీూ) ముక్కలను పరిశీలించి, శరీరంలోని ఏ అవయవంలో మార్పులు జరుగుతున్నాయో తెలుసుకునే విధంగా రూపొందించారు. ఈ పరీక్షలో సెల్-ఫ్రీ డీఎన్ఏ ను ఉపయోగిస్తారు. శరీరంలోని కణా లు సహజంగా చనిపోయినప్పుడు వాటి నుంచి కొంత డీఎన్ఏ రక్తంలోకి విడుదలవుతుంది. ఈ డీఎన్ఏ ముక్కలు అవి ఏ కణజాలం నుంచి వచ్చాయనే సమాచారాన్ని కలిగి ఉంటాయి.ఏంటీ మిథైల్ స్కాన్ డీఎన్ఏ..సాధారణంగా క్యాన్సర్‌కు కారణవుయ్యే జన్యు మార్పులను మాత్రమే వెతకడం కాకుండా, మిథైల్‌స్కాన్ డీఎన్ఏ లో జరిగే మిథైలేషన్ అనే రసాయన మార్పులను పరిశీలిస్తుంది. ఈ మార్పులు జన్యువులు ఎలా పనిచేయాలో నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతిరోజూ శరీరంలో కోట్లాది కణాలు చనిపోవడంతో వాటి డీఎన్ఏ రక్తంలోకి చేరుతుంది. అయితే రక్తంలో ఎక్కువ భాగం డీఎన్ఏ ఆరోగ్యకరమైన రక్త కణాల నుంచే వస్తుంది. దీంతో కణితి లేదా దెబ్బతిన్న అవయవం నుంచి వచ్చే చాలా తక్కువ మొత్తంలో డీఎన్ఏను గుర్తించడం కష్టంగా ఉంటుంది. ఈ సమస్యను తగ్గించేందుకు పరిశోధకులు రక్త నమూనాను విశ్లేషించే ముందు సాధారణంగా రక్త కణాల నుంచి వచ్చే అన్‌మిథైలేటెడ్ డీఎన్ఏలో ఎక్కువ భాగాన్ని ప్రత్యేక ఎంజైమ్‌లతో తొలగించే విధానాన్ని అభివృద్ధి చేశారు. దీంతో మిగిలిన నమూనాలో ఘన అవయవాలకు సంబంధించిన మిథైలేటెడ్ డీఎన్ఏ ఎక్కువగా ఉంటుంది.

ప్రయోగాత్మకంగా పరిశోధన..ఈ విధానం ద్వారా వ్యాధికి సంబంధించిన సంకేతాలను పెద్ద మొత్తంలో జన్యు పదార్థాన్ని సీక్వెన్స్ చేయకుండానే పరిశీలించవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. దీనివల్ల పరీక్ష ఖర్చును కూడా తగ్గించే అవకాశం ఉంది. ఈ సాంకేతికతను పరీక్షించేందుకు పరిశోధకులు మొత్తం 1061 మంది వ్యక్తుల రక్త నమూనాలను విశ్లేషించారు. ఇందులో కాలేయం, ఊపిరితిత్తులు, అండాశయాలు, జీర్ణాశయాని కి సంబంధించిన క్యాన్సర్లు ఉన్నవారితోపాటు వివిధ




కాలేయ వ్యాధులతో బాధపడుతున్నవారు, క్యాన్సర్ కాని ఊపిరితిత్తుల నోడ్యూల్స్ ఉన్నవారు, ఆరోగ్యవంతులు కూడా ఉన్నారు. వివిధ అవయవాలకు ప్రత్యేకమైన డీఎన్ఏ మిథైలేషన్ నమూనాలు ఉంటాయి. వ్యాధి వచ్చినప్పుడు ఈ నమూనాల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ లక్షణాన్ని ఉపయోగించి వ్యాధి ఉందా లేదా అనే విషయంతో పాటు, అసాధారణ డీఎన్ఏ సంకేతం ఏ అవయవం నుంచి వచ్చి ఉండవచ్చో గుర్తించేందుకు పరిశోధకులు ప్రయత్నించారు.మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌ల ఉపయోగం..సంక్లిష్టమైన మిథైలేషన్ నమూనాలను అర్థం చేసుకోవడానికి మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను కూడా ఉపయోగించారు. ఆరోగ్యవంతులను క్యాన్సర్ ఉన్నవారిగా తప్పుగా గుర్తించే అవకాశాన్ని తక్కువగా ఉంచే 98 శాతం స్పెసిఫిసిటీ వద్ద, అన్ని దశల క్యాన్సర్లను కలిపి చూసినప్పుడు పరీక్ష సుమారు 63 శాతం క్యాన్సర్ కేసులను గుర్తించింది. ప్రారంభ దశ క్యాన్సర్లను గుర్తించే సామర్థ్యం సుమారు 55 శాతంగా ఉంది. కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్నవారిలో ఫలితాలు మరింత ఆశాజనకంగా కనిపించాయి. ముఖ్యంగా కాలేయ సిరోసిస్ లేదా హెపటైటిస్-బి వైరస్ ఇన్ఫెక్షన్ ఉన్నవారిలో దాదాపు 80 శాతం కాలేయ క్యాన్సర్ కేసులను పరీక్ష గుర్తించింది. ఈ సమూహంలో స్పెసిఫిసిటీ 90 శాతానికి కొద్దిగా మించి ఉంది.85 శాతం మేర పనితీరు..మిథైల్‌స్కాన్ క్యాన్సర్‌ను గుర్తించడానికే పరిమితం కాకుండా వివిధ రకాల కాలేయ వ్యాధులను కూడా వేరు చేయగలిగే సామర్థ్యాన్ని చూపించింది. వైరల్ హెపటైటిస్, మెటబాలిక్-అసోసియేటెడ్ లివర్ డిసీజ్ వంటి పరిస్థితులను సుమారు 85 శాతం మంది రోగుల్లో సరిగ్గా వర్గీకరించింది. దీంతో భవిష్యత్తులో ఈ సాంకేతికతకు క్యాన్సర్ గుర్తింపుకు మించిన ఉపయోగాలు ఉంటాయని పరిశోధకులు భావిస్తున్నారు. ఈ పరీక్షలో మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఇది కేవలం వ్యాధి ఉన్నట్లు లేదా లేనట్లు చెప్పే పరీక్షగా మాత్రమే కాకుండా, అసాధారణ డీఎన్ఏ సంకేతం ఏ కణజాలం లేదా అవయవం నుంచి వస్తుందో సూచించే అవకాశం కూడా కలిగి ఉంటుంది. ఒకవేళ భవిష్యత్తులో ఇలాంటి రక్త పరీక్షలను సాధారణ స్క్రీనింగ్‌లో ఉపయోగిస్తే, ఏ అవయవాన్ని తదుపరి పరీక్షలకు లక్ష్యంగా చేసుకోవాలో నిర్ణయించడంలో ఇది వైద్యులకు సహాయపడుతుంది.ఇతర పరీక్షలూ అవసరమే..అయితే రక్త పరీక్షలో క్యాన్సర్‌కు సంబంధించిన సంకేతం కనిపించడం మాత్రమే క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారించదు. అలాంటి ఫలితం వచ్చినప్పుడు సంబంధిత అవయవాన్ని పరిశీలించేందుకు ఇమేజింగ్, బయాప్సీ లేదా ఇతర నిర్ధారణ పరీక్షలు అవసరం అవుతాయి. అందువల్ల ఈ పరీక్ష భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చినా, తుది నిర్ధారణకు ఇతర వైద్య పరీక్షలు అవసరమే. ప్రస్తుతం ఈ ఫలితాలు ప్రారంభ దశలోనే ఉన్నాయి. నిజ జీవితంలో సాధారణ స్క్రీనింగ్‌కు ఉపయోగించినప్పుడు పరీక్ష ఎంత కచ్చితంగా పని చేస్తుందో తెలుసుకోవడానికి మరింత పెద్ద స్థాయిలో, ముందస్తుగా ప్రణాళిక చేసిన క్లినికల్ ట్రయల్స్ అవసరం.

ఒకే రక్త పరీక్షతో అనేక రకాల క్యాన్సర్లు, కాలేయ వ్యాధులు లేదా ఇతర అవయవ సమస్యలను గుర్తించే అవకాశం ఆశాజనకంగా ఉన్నప్పటికీ, దీనిని సాధారణ వైద్య పరీక్షగా ఉపయోగించడానికి మరిన్ని అధ్యయనాలు అవసరమని చేస్తున్నారు

# వంగసీమలో స్విస్ మానవత్వం

చేతి నిండా సంపాదన, ఖరీదైన కారు, విలాసవంతమైన లైఫ్‌స్టైల్, కార్పొరేట్ ప్రపంచంలో తిరుగులేని విజయం. పదహారేండ్ల క్రితం స్విట్జర్లాండ్‌లో సాండ్రా లావిగోజోవిచ్ జీవిత చిత్రమిది. కానీ, ఆ మెరుస్తున్న లోకం ఆమెను సంతృప్తి పరచలేదు. చుట్టూ ఉన్న పేదరికం, అసమానతలు ఆమె మనసును కలచివేశాయి. దీంతో ఆ సౌకర్యాలన్నిటికీ స్వస్తి చెప్పి, భారతదేశంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆమె అడుగులు ముందుకు వేసింది. ప్రస్తుతం ఇండియాలో తన కలల ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్న సాండ్రా అంతరంగమిది భారతదేశం నా సొంతిల్లు లాంటిది అని చెబుతుంది సాండ్రా! పదిహేనేండ్ల కిందట ఇక్కడికి




తొలిసారి వచ్చిందామె. ఒక పాఠశాల ప్రారంభించింది. 'అప్పటి నుంచి స్విట్జర్లాండ్, భారత్‌ల మధ్య నా సమయాన్ని పంచుకుంటూ వస్తున్నాను. ఈ ప్రయాణం నాకు అంత సులభంగా ఏమీ సాగలేదు. ఒక విదేశీ మహిళగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నాను. మొదట్లో ప్రజలు నన్ను నమ్మలేదు. నేనొక విదేశీయురాలినని అనుమానించారు. చాలా మంది క్రిస్టియన్ మిషనరీ అని భావించారు.అయితే, నేను చాలా ఏండ్లుగా సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్నాను. నేటికీ ఈ అపోహలు అప్పుడప్పుడు ఎదురవుతూనే ఉంటాయి' అని చెబుతుంది సాండ్రా. ఇండియాకు వచ్చిన తర్వాత రైళ్లలో దేశమంతా పర్యటించింది. పల్లె భారతాన్ని కండ్లారా చూసింది. వివిధ ఎన్జీవోలతో కలిసి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంది. ఈ ప్రయాణంలో పశ్చిమ్‌బెంగాల్‌లోని సాగర్ ద్వీపంలో ఆగిందామె. అక్కడ ప్రాథమిక పాఠశాల నెలకొల్పింది. మహిళల సాధికారత కోసం తన వంతు ప్రయత్నం చేస్తున్నది. గృహ హిం స, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవా ణాపై వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నది.

# ప్రీడయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేసే మంచి బ్యాక్టీరియా ఏం చేస్తే పొందవచ్చు

భారత్‌లో ప్రీడయాబెటిస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతోపాటు పేగు ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్న వయసులోనే ప్రీడయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించేందుకు ఆహారం, శారీరక చురుకుదనం, నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటి జీవనశైలి మార్పులు కీలకంగా మారుతున్నాయి. పేగుల్లోని సూక్ష్మజీవుల సమతుల్యత దెబ్బతింటే ఇన్సులిన్ నిరోధకత, గ్లూకోజ్ నియంత్రణలో సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్రీడయాబెటిస్ అంటే రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, డయాబెటిస్ స్థాయికి ఇంకా చేరని పరిస్థితి. ఫాస్టింగ్ బ్లడ్ గ్లూకోజ్ 100-125 ఎ్రస్ట్రూ మధ్య ఉండటం, భోజనం తర్వాత రెండు గంటల రక్తంలో గ్లూకోజ్ 140-199 ఎ్రస్ట్రూ మధ్య ఉండటం లేదా ఎహెూ1ఎ 5.7-6.4 శాతం మధ్య ఉండటం ప్రీడయాబెటిస్‌కు సూచనలుగా పరిగణిస్తారు. చిన్న వయసులోనే ప్రీడయాబెటిస్ రావడానికి అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం, జీవక్రియలో మార్పులు, ఇతర పర్యావరణ కారణాలు దోహ దం చేస్తాయని అంటున్నారు.

షుగర్‌కు, పేగుల ఆరోగ్యానికి సంబంధం..

పేగు ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణకు మధ్య సంబంధం ఉంది. పేగుల్లో ఉండే ప్రయోజనకరమైన బ్యాక్టీరియా రకాల వైవిధ్యం తగ్గడం లేదా పేగు సూక్ష్మజీవుల సమతుల్యత దెబ్బతినడాన్ని గట్ డైస్బయోసిస్ అంటారు. ఇలాంటి మార్పులు గ్లూకోజ్ జీవక్రియ, ఇన్సులిన్ సెన్సిటివిటీపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. పేగు, కాలేయం, ప్యాంక్రియాస్ పరస్పరం అనుసంధానమై పనిచేసే వ్యవస్థలో భాగాలు కావడంతో, ఒకదానిలో వచ్చే మార్పులు మరొకదానిపై ప్రభావం చూపుతాయి. కడుపు ఉబ్బరం ఒక్కటే మెటబాలిక్ ఆరోగ్యం సరిగా లేదని నిర్ధారించే లక్షణం కాదు. అయితే ఉబ్బరంతోపాటు గ్యాస్, మలబద్ధకం, అలసట, తరచూ తీపి పదార్థాలు తినాలనే కోరిక, పొట్ట చుట్టూ బరువు పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తే జీవనశైలి, మెటబాలిక్ ఆరోగ్యంపై దృష్టి పెట్టడం మంచిది. పేగుల్లోని సూక్ష్మజీవుల సమతుల్యత దెబ్బతినడం వల్ల శరీరంలో అంతర్గత వాపు, గ్లూకోజ్ నియంత్రణలో మార్పులు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ముందుగా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. సంపూర్ణ ధాన్యాలు, కూరగాయలు,



పండ్లు, పప్పుధాన్యాలు వంటి ఆహారాలు పేగుల్లోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాకు మద్దతు ఇస్తాయి. సహజమైన ప్రీబయోటిక్స్‌ను ఆహారంలో చేర్చడం కూడా పేగు సూక్ష్మజీవుల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది.ప్రోబయోటిక్ ఆహారాలను తీసుకుంటే..

పెరుగు, పులియబెట్టిన కూరగాయలు వంటి ప్రోబయోటిక్ ఆహారాలను తీసుకోవడం ద్వారా కూడా జీర్ణాశయ ఆరోగ్యానికి మద్దతు లభిస్తుంది. అయితే ప్రోబయోటిక్స్‌ను మాత్రమే ఆధారంగా చేసుకోవడం కాకుండా, మొత్తం ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా తీసుకోవడం ముఖ్యమని పరిశోధనలు సూచిస్తున్నాయి. అదే సమయంలో అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించడం అవసరం. అధిక చక్కెర, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, కృత్రిమ పదార్థాలు ఎక్కువగా ఉండే అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను అధికంగా తీసుకోవడం పేగు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. వాటికి బదులుగా సహజమైన, పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను ఎంచుకోవడం మంచిది. నిద్రకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. శరీరానికి తగిన విశ్రాంతి లభించినప్పుడు పేగు పనితీరు మెరుగ్గా ఉండే అవకాశం ఉంటుంది. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల పేగుల్లోని సూక్ష్మజీవుల వైవిధ్యానికి, రక్తంలో గ్లూకోజ్ నియంత్రణకు మద్దతు లభిస్తుంది.ఒత్తిడిని తగ్గించాలి..ఒత్తిడిని నియంత్రించడం కూడా ముఖ్యమే. పేగు, మెదడు మధ్య సన్నిహిత సంబంధం ఉండటంతో, ఒత్తిడి పెరిగినప్పుడు విడుదలయ్యే కార్టిసాల్ హార్మోన్ రక్తంలో చక్కెర నియంత్రణపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందువల్ల తగిన నిద్ర, శారీరక శ్రమ, ఒత్తిడి నియంత్రణ వంటి అలవాట్లు పేగు ఆరోగ్యంతోపాటు మెటబాలిక్ ఆరోగ్యానికి కూడా ఉపయోగపడతాయి. ఓట్స్, కందిపప్పు వంటి పప్పుధాన్యాలు, బీన్స్, ఆకుకూరలు, గింజలు, విత్తనాలు, పెరుగు, బెర్రీలు వంటి ఆహారాలను సమతుల్య ఆహారంలో భాగంగా చేర్చుకోవచ్చు. ఇవి పేగు ఆరోగ్యానికి, రక్తంలో చక్కెర నియంత్రణకు అవసరమైన పోషకాలను అందించడంలో సహాయపడతాయి. ప్రోబయోటిక్స్ తీసుకోవడం వల్ల ఎహెూ1ఎ, ఫాస్టింగ్ ప్లాస్మా గ్లూకోజ్, ఇన్సులిన్ స్థాయిలపై కొంత ప్రయోజనకరమైన ప్రభావం ఉంటుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే ఇవి ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం వంటి జీవనశైలి మార్పులకు ప్రత్యామ్నాయం కావు.ఈ లక్షణాలు ఉంటే..అధికంగా దాహం వేయడం, తరచూ మూత్ర విసర్జన చేయడం, ఎప్పుడూ ఆకలిగా అనిపించడం, నిరంతర అలసట, చూపు మసకబారడం, చర్మంపై నల్లని మచ్చలు లేదా రంగు మారడం, ఊహించని విధంగా బరువు పెరగడం లేదా తగ్గడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి కనిపించినప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించుకోవడం అవసరం అవుతుంది. ప్రీడయాబెటిస్‌ను గుర్తించేందుకు ప్రధానంగా ఫాస్టింగ్ బ్లడ్ గ్లూకోజ్, ఎహెూ1ఎ, ఓరల్ గ్లూకోజ్ టాలరెన్స్ టెస్ట్ వంటి పరీక్షలను ఉపయోగిస్తారు. ఈ పరీక్షల ఫలితాలను వైద్య నిపుణుడి సలహాతో అర్థం చేసుకోవాలి. పేగు సూక్ష్మజీవుల్లో ఆహార మార్పుల తర్వాత 24-48 గంటల్లోనే కొన్ని మార్పులు కనిపిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నప్పటికీ, స్థిరమైన దీర్ఘకాలిక మార్పులు రావడానికి అనేక వారాల నుంచి నెలల వరకు పడుతుంది. అందువల్ల పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం తాత్కాలిక డైట్ కంటే నిరంతరం పాటించే ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

# కోవిడ్ 19 తగ్గిన తరువాత కూడా ఇన్‌ఫెక్షన్ శరీరంలో చాలా కాలంగా ఉంటుందా అధ్యయనంలో ఏం తేలింది

కోవిడ్-19 తర్వాత కొంతమందిలో నెలలు లేదా సంవత్సరాల పాటు కొనసాగే లక్షణాలకు కారణాలపై శాస్త్రవేత్తలు మరింత లోతుగా పరిశోధిస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాన్‌ఫ్రాన్సిస్కో (యూసీఎస్ఎఫ్) పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో లాంగ్ కోవిడ్ ఉన్నవారి పేగు కణజాలంలో రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన అనేక అసాధారణ మార్పులు కనిపించాయి. వైరస్ అవశేషాలను తొలగించేందుకు శరీరం ప్రయత్నిస్తూనే ఉన్నప్పటికీ, అదే సమయంలో వాపును పెంచే ప్రక్రియలు కొనసాగుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. లాంగ్ కోవిడ్ ఉన్నవారిలో రోగనిరోధక వ్యవస్థ దీర్ఘకాలంగా కరోనావైరస్ అవశేషాలతో పోరాడుతున్న పరిస్థితిలో ఉంటుందని ఈ పరిశోధన సూచిస్తోంది. శరీరంలోని తొలి రక్షణ వ్యవస్థల్లో కొన్ని ఇన్ఫెక్షన్లు తగ్గిన చాలా కాలం తర్వాత కూడా క్రియాశీలంగా ఉన్నట్లు గుర్తించారు. మరో వైపు, వైరస్ ఉన్న కణాలను గుర్తించి నాశనం చేయాల్సిన కొన్ని రోగనిరోధక ప్రక్రియలు బలహీనపడినట్లు తేలింది. దీంతో శరీరంలో వాపు కొనసాగుతున్నప్పటికీ, దానికి కారణమయ్యే వైరస్ అవశేషాలను సమర్థంగా తొలగించే సామర్థ్యం తగ్గిన పరిస్థితి ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు.2 ఏళ్ల తరువాత కూడా నమూనాలు..అయితే ఈ అధ్యయనం వైరస్ శరీరంలో కొనసాగడమే లాంగ్ కోవిడ్‌కు లేదా రోగనిరోధక వ్యవస్థలో కనిపించిన మార్పులకు నేరుగా కారణమని నిరూపించలేదు. ఈ పరిశోధన ఇంకా పీర్ రివ్యూకు ముందున్న ప్రీప్రింట్ దశలో ఉంది. అయినప్పటికీ లాంగ్ కోవిడ్ చికిత్సకు సంబంధించి కొత్త మార్గాలను అన్వేషించేందుకు ఈ ఫలితాలు ఉపయోగపడే అవకాశం ఉంది. ప్రస్తుతం విస్తృతంగా నిర్వచించిన లాంగ్ కోవిడ్ కేసుల్లో యాంటీవైరల్ మందులు మాత్రమే స్పష్టమైన ప్రయోజనాన్ని చూపించలేకపోయాయి. అందువల్ల భవిష్యత్తులో చికిత్సలో శరీరంలో మిగిలి ఉండే




వైరస్‌ను లక్ష్యంగా చేసుకోవడం తోపా టు, వైరస్ ఉన్న కణాలను తొలగించే రోగనిరోధక వ్యవస్థ సామర్థ్యాన్ని పునరుద్ధరించే విధానాలను కూడా కలిపి ఉపయోగించాల్సి వస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ అధ్యయనంలో లాంగ్ కోవిడ్ ఉన్న 44 మంది, కోవిడ్ నుంచి పూర్తిగా కోలుకున్న 13 మంది నుంచి చిన్నపేగు దిగువ భాగానికి సంబంధించిన కణజాల నమూనాలను సేకరించారు. పాల్గొన్నవారిలో మొదటిసారి సార్స్ కోవ్ 2 ఇన్ఫెక్షన్ గుర్తించిన దాదాపు రెండేళ్ల తర్వాత ఈ నమూనాలను సేకరించడం గమనార్హం. వైరస్ ఉనికిని గుర్తించడంతోపాటు, వేలాది జన్యువుల కార్యకలాపాలు, వివిధ రకాల రోగనిరోధక కణాల ప్రవర్తనను పరిశోధకులు పరిశీలించా రు.పేగు కణజాలంలో ఆనవాళ్లు..లాంగ్ కోవిడ్ ఉన్న 44 మందిలో 12 మందిలో అంటే సుమారు 27 శాతం మందిలో పేగు కణజాలంలో సార్స్ కోవ్ 2 ఆనవాళ్లు కనిపించాయి. పూర్తిగా కోలుకున్న 13 మందిలో ఒకరిలో మాత్రమే ఇలాంటి ఆనవాళ్లు గుర్తించారు. అయితే ఈ తేడాను గణాంకపరంగా ముఖ్యమైనదిగా నిర్ధారించలేదు. అలాగే వైరస్‌కు సంబంధించిన జన్యు పదార్థం కనిపించడం వల్ల శరీరంలో పూర్తిగా పనిచేసే, అంటువ్యాధిని కలిగించే వైరస్ ఇప్పటికీ ఉందని నిర్ధారించలేమని పరిశోధకులు స్పష్టం చేశారు. పేగు లోపలి పొరను ఏర్పరుచుకునే కణాల్లో సింగిల్-స్ట్రాండెడ్, డబుల్-స్ట్రాండెడ్ వైరల్ ఆర్ఎన్ఏ రెండింటినీ పరిశోధకులు గుర్తించారు. సాధారణంగా ఈ కణాలు కొన్ని రోజుల్లోనే కొత్త కణాలతో భర్తీ అవుతుంటాయి. అందువల్ల అక్కడ వైరస్ సంబంధిత పదార్థం కనిపించడం వల్ల శరీరంలో వైరస్ కార్యకలాపాలు కొనసాగుతూ ఉంటాయని లేదా శరీరంలోని మరొక ప్రాంతం నుంచి వైరస్ పదార్థానికి పేగు కణాలు పదేపదే గురవుతూ ఉంటాయని పరిశోధకులు పేర్కొన్నారు. మరో ముఖ్యమైన అంశం.. రోగనిరోధక వ్యవస్థలో కనిపించిన మార్పులు రక్తంలో కంటే పేగు కణజాలంలోనే ఎక్కువగా కనిపించాయి. దీంతో కేవలం రక్త పరీక్షల ద్వారా లాంగ్ కోవిడ్‌కు సంబంధించిన అన్ని జీవసంబంధ మార్పులను గుర్తించడం సాధ్యం కాదని ఈ అధ్యయనం సూచిస్తోంది. లాంగ్ కోవిడ్‌కు సంబంధించిన కారణాలను అర్థం చేసుకోవడంలో శరీరంలోని వివిధ కణజాలాలను నేరుగా పరిశీలించడం కూడా కీలకమని పరిశోధన ఫలితాలు తెలియజేస్తున్నాయి.

# పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ చేసి ఇంజనీరింగ్ కాలేజీలకు పోతే తప్పేముంది ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

స్కిల్ వర్సిటీలో పాలిటెక్నిక్ కాలేజీల విలీనానికి రేవంత్ రెడ్డి తెచ్చిన శక్తి స్కీమ్‌పై విద్యార్థుల ఆగ్రహం వ్యక్త చేస్తున్నారని తెలిసిందే. పాలిటెక్నిక్ విద్యార్థినులను లేబర్లుగా మార్చేస్తున్నారని.. శక్తి స్కీమ్‌లో పాలిటెక్నిక్ కాలేజీని విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నారు. వెంటనే శక్తి స్కీమ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వారి ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా నిలిచింద్.బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు మద్దతు తెలిపారు. విద్యార్థులతో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉన్న విద్యాశాఖ పరిధిలోని పాలిటెక్నిక్ కాలేజీల వేలాది మంది విద్యార్థులు ఇవాళ తెలంగాణ వ్యాప్తంగా రోడ్డెక్కి వాళ్లు భవిష్యత్



గురించి హాహాకారాలు చేస్తుంటే మీరు మాత్రం కుటుంబసమేతంగా ఢిల్లీకి పోయి.. ఢిల్లీ నుంచి లండన్‌లో పెళ్లిళ్లకు పోయి అక్కడి నుంచి కొన్ని రోజులు హాయిగా సరదాగా గడపేందుకు అమెరికాకు వెళ్లారు. ఇక్కడనేమో మీకు ఓటేసిన తల్లిదండ్రుల గర్భాన పుట్టిన బిడ్డలు తెలంగాణ పేదింటి ముద్దుబిడ్డలు రోడ్డు మీద ఇవాళ హాహాకారాలు చేస్తున్నారని మండిపడ్డారు.మీ ఆదేశాల మేరకు మీ కిందనే పనిచేస్తున్న పోలీసులు ఈ బిడ్డలందరి మీద ఘోరంగా దౌర్జన్యాలు చేశారు. రేవంత్ రెడ్డి విద్యార్హతలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఆయన విద్యార్థి దశలో వనపర్తిలో పాలిటెక్నిక్ చదివిండు. దాని తర్వాత ఆయన ఏవీ కాలేజీలో బీఏ చేసిండు. దాని తర్వాత ఆయన రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా మారిండు. ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి అయిండు.. మీరు వనపర్తిలో పాలిటెక్నిక్ చేసి సికింద్రాబాద్ ఏవీ కాలేజీలో బీఏ చేసి మళ్లీ తర్వాత రియల్ ఎస్టేట్ దందాలకు పోగలిగినప్పుడు ఈ పిల్లలు పాలిటెక్నిక్ 3 సంవత్సరాలు చేసి ఈసెట్ పోతే తప్పేంది.. మీరు పాలిటెక్నిక్ చేసి బీఏ చేయగలిగినప్పుడు పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ చేసి ఇంజనీరింగ్ కాలేజీలకు .. అని ప్రశ్నించారు.

## సాగు నీటి కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి కాలువ బాట అడ్డుకున్న పోలీసులు పరిస్థితి ఉద్రిక్తం



**జనగామ:** జనగామ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలోని దేవరుప్పుల, కొడకండ్ల మండలకు సాగు నీరు విడుదల చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేపట్టిన కాలువ బాటను సింగరాజుపల్లి గ్రామంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తల ధర్నా చేపట్టారు. తీవ్ర ఉద్రిక్తత నడుమ ధర్నా చేస్తున్న ఎర్రబెల్లిని అరెస్ట్ చేసి దేవరుప్పుల పోలీస్ స్టేషన్ కి తరలించారు. శాంతియుతంగా నిరసన చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ తరఫున ఉద్యమిస్తామన్నారు. ఎర్రబెల్లిని భేషరతుగా విడుదల చేయాలని ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాగా తోపులాటలో ఎర్రబెల్లికి నుదుటికి స్వల్పంగా గాయం కావడంతో పోలీసులు దవాఖానకు తరలించి చికిత్స చేయించారు.

# పాఠశాల స్థాయి నాటక పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

**హనుమకొండ చౌరస్తా:** వరంగల్ ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లా పాఠశాల స్థాయి బాలల నాటిక పోటీలను నిర్వహించనున్నట్టు క్లబ్ ఫౌండర్ నేరెళ్ల శోభావతి, కన్వీనర్ మద్రి రేణుక తెలిపారు. వారు గురువారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను, నటనా కళను వెలికితీసి ప్రోత్సహించి, బాధ్యతాయుతమైన సమాజహితులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు.హనుమకొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ (ఆశ్రమ/గురుకుల) పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. నాటికలో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా అదే పాఠశాలకు చెందిన వారై ఉండాలి. ప్రతి నాటిక వ్యవధి 30 నుంచి 45 నిమిషాల మధ్య ఉండాలి. ముందుగా పాఠశాల యాజమాన్యా ల ఆధ్వర్యంలో విద్యార్థులతో నాటికలను సిద్ధం చేయించాలి. అనంతరం ఇన్నర్ వీల్ క్లబ్ న్యాయ నిర్ణేతల బృందం పాఠశాలలను నేరుగా సందర్శించి, నాటికల నాణ్యతను పరిశీలించి తుది పోటీలకు ఎంపిక చేస్తుంది.సమాజంలో చైతన్యం రగిలించే ఆలోచనాత్మక కథాంశాలకు ప్రాధాన్యం




ఇస్తారు. కుల వివక్ష నిర్మూలన, మూఢనమ్మకాలు, నరబలుల వ్యతిరేక ప్రచారం, ఈవ్‌టీజింగ్/ అమ్మాయి లపై జరుగుతున్న వేధింపుల నివారణ, కలుషి త ఆహారం-ఆరోగ్య భద్రత ఇతర సామాజిక సంక్షేమ, చైతన్యవంతమైన అంశాల ఆధారం గా నాటికలు ఉండాలి.ప్రథమ బహుమతి రూ. 10,000, షీల్డ్, ప్రశంసాపత్రం, ద్వితీ య బహుమతి రూ. 8,000, షీల్డ్, ప్రశం సాపత్రం ఇస్తారు. ప్రదర్శించిన ప్రతి నాటిక కు ప్రదర్శన పారితోషికంగా రూ. 5,000 చొప్పున ప్రోత్సాహక బహుమతి, ఉత్తమ నటీనటులు, సాంకేతిక నిపుణులకు ప్రత్యేక జ్ఞాపికలు (వీవఎవత్‌శీం), ప్రశంసా పత్రాలు అందజేస్తారు. రిజిస్ట్రేషన్, ఎంట్రీల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 30. అక్టోబర్ 15 నుంచి 30 వరకు పరిశీలిస్తారు. పోటీలు నవంబర్ 12, 13, 14 తేదీల్లో హనుమకొండలోని నేరేళ్ల వేణు మాధవ్ కళాప్రాంగణంలో నిర్వహిస్తారు. ఇతర వివరాలకు 8897552958, 88975 52958, 9963338116, 9985549900, 9866253646, 9030972224 నంబర్లకు ఫోన్ చేయాలి. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ సుమతి నాయుడు, సభ్యులు వీ లక్ష్మీ కాంతారావు, టీ లక్ష్మణరావు, నాగేశ్వరరావు, కే లలిత, ఎం లావణ్య ఎం రేణుక పాల్గొన్నారు.

# మంచిర్యాలలో కాకరేపుతున్న వెంకటస్వామి విగ్రహ ఆవిష్కరణ

**మంచిర్యాల :** మంచిర్యాల జిల్లాలో కాకా విగ్రహ ఆవిష్కరణ రాజకీయంగా కాక రేపుతోంది. జిల్లా కాంగ్రెస్‌లో మళ్లీ వర్గ విభేదాలు తలెత్తడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో కొన్నేళ్లుగా కవర్‌తో కప్పి ఉంచిన కాకా గడ్డం వెంకటస్వామి విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు వ్యతిరేక వర్గానికి చెందిన మంతెన జగన్‌మోహన్‌రావు, మాజీ వైస్ చైర్మన్ ఉప్పలయ్యతో పాటు భారీ సం ఖ్యలో కార్యకర్తలు కవర్ తొలగించి ఆవిష్కరించారు.అనంతరం విగ్రహానికి పాలాభిషేకంచేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి వివేక్ వర్గంగా ఉన్న జగన్మోహన్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. విగ్రహావిష్కరణ అనంతరం జగన్ ఇంటి సమీపంలో భారీ ఎత్తున పోలీసుల మోహరించారు. మొన్న



ఎంపీ వంశీ పర్యటన సందర్భంగా దండేపల్లిలో జరిగినట్లు ఇక్కడ సైతం గొడవలు జరిగే అవకాశం ఉందని తెలిసి పోలీసులను మోహరించినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. మొత్తానికి ఈ వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## సిద్దిపేట జిల్లాలో విషాదం బావిలోకి దూసుకెళ్లిన కారు నలుగురు మృతి

**సిద్దిపేట:** సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో కి దూసుకెళ్లిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈవిషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మండలంలోని బలవంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు (30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్స్ (4), కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా బుధవారం అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి బావిలో పడపోయారు.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో



బావిలో నుంచి కారును, నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందడంతో బలవంతాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జూరాల ప్రాజెక్టు వద్ద రోడ్డు ప్రమాదం ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు

**జోగులాంబ గద్వాల :** విహారంలో విషాదం చోటు చేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సందర్శనకు వచ్చి రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడ్డారు. ధరూర్ మండల జూరాల ప్రాజెక్టు రోడ్డుపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గానికి చెందిన శివకుమా ర్(మల్లేపల్లి), గణేష్(పీర్లగుట్ట), శ్రీకాంత్ (పెద్దాయపల్లి) ముగ్గురు కలిసి బైక్ పై జూరాల ప్రాజెక్టు సందర్శనకు వచ్చారు.బైక్ పై గద్వాల వైపు వెళ్తున్న క్రమంలో డ్యాం రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేక్ వద్ద బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న డివైడర్ కు ఢీకొట్టింది. ప్రమాదంలో ముగ్గురు కిందపడ్డారు. గణేష్ , శివకుమార్ లకు తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన వారిని గద్వాల జిల్లా దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అనంతరంమహబూబ్‌నగర్ తరలించారు.

# రైతులకు కోతల్లేని కరెంట్ ఇవ్వాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా



**నల్లగొండ :** నకిరేకల్ నియోజకవర్గంలో రైతులకు కోతల్లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందజేయాలని కోరుతూ నల్లగొండలోని ట్రాన్స్‌కో విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ముందు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో రైతన్నలతో కలిసి కాలిపోయిన బోరు మోటర్లతో పాటు ఎండిపోయిన వరి కట్టలతో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు రైతులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో నీళ్లు, కరెంట్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.నియోజకవర్గంలో కరెంట్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో రెప్పపాటు కూడా కరెంట్ పోలేదని గుర్తు చేశారు. లో వోల్టేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు.

## 30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై

**హైదరాబాద్ :** స్టేషన్ బెయిల్ మంజూరి కోసం రూ. 30 వేలు తీసుకున్న ఎస్సైని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కామారెడ్డి జిల్లా రాజంపేట ఎస్సై దువ్వాల ఆంజనేయులుగురువారం తన ఇంటిలో బాధితుడు నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. తన కుమారుడికి స్టేషన్ బెయిల మంజూరు చేసి చార్జిషీట్‌లో తక్కువ శిక్షపడే సెక్షన్లు విధించాలని కోరుతూ బాధితుడు ఎస్సైను సంప్రదించాడు.దీంతో ఎస్సై లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వారి వ్యూహం ప్రకారం ఎస్సై లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఎస్సైపై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచామని ఏసీబీ అధికారులు వివరించారు. నంబర్ 1064కు గాని ,9440446106 అనే వాట్సప్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## 22A నిషేధిత జాబితా భూముల దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాసిన హరీశ్ రావు

తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఎవీణూా అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను 22ఏ జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి ఐ 30% కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. 22ఏపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని లేఖలో పేర్కొన్నారు.

# గద్వాల పట్టణంలో పట్టపగలే రెచ్చిపోయిన దొంగలు బంగారం నగదు అపహరణ

**జోగులాంబ గద్వాల :** గద్వాల్ పట్టణంలోని 2వ వార్డులో పట్టపగలే ఓ టీచర్ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి దాదాపు నాలుగు తులాల బంగారు ఆభరణాలు, నగదు అపహరించినట్లు బాధితులు చెబుతున్నారు..ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్,పట్టణ ఎస్ఐ కల్యాణ్ కుమార్ ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పట్టణంలో వరుస చోరీల నేపథ్యంలో పోలీసులు గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

**చోరీకి గురైన బంగారం,నగదు ఎంత**

బాధితులు ఇద్దరు (భార్యాభర్తలు) టీచర్లు కావడంతో బుధవారం ఉదయం ఇంటికి తాళం వేసి వెళ్లి సాయత్రం తిరిగి వచ్చి చూసే సరికి తాళం విరిగి ఉండటంతో దొంగతనం జరిగినట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, మొదట 5తులాలు



బంగారం, రూ.2,50,000నగదు పోయిందని అన్నప్పటికి తర్వాత 4తులాలు బంగారం, రూ. 25వేలు మత్రమే చోరీకి గురైనట్లు తెలిసింది. ఈ విషయంపై పట్టణ ఎస్ఐ కల్యాణ్ కుమార్ ని వివరణ కోరగా ప్రస్తుతం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని విచారణ అనంతరం చోరీకి గురైన బంగారం, నగదు మొత్తంవాటిఎస్ఐ కల్యాణ్ కుమార్ తెలిపారు.

తెలంగాణ దైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక
శుక్రవారం, ఆగస్టు 21, 2026


# సీబీఐ విచారణకు సిద్ధం మీరు సిద్ధమా

# చంద్రబాబూ వైఎస్ జగన్ సవాల్




**అమరావతి :** వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు సవాల్ విసిరారు. 2018లో జరిగిన గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు చంద్రబాబు చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్ –1 పరీక్షలు, 2025లో కూటమి పాలనలో నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో అక్రమాలపై సీబీఐ విచారణకు తాము సిద్ధమని, మీరు సిద్ధమా అంటూ చాలెంజ్ చేశారు. విచారణకు సిద్ధమైతే సీబీఐకి లేఖ రాయాలని డిమాండ్ చేశారు.తాడేపల్లి నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. ఏపీపీఎస్సీ గ్రూప్–1లో ఎలాంటి అవకతవకలు జరుగలేదని చంద్రబాబు వేసిన సిట్ చెప్పిందని, అయినా బాబు ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తుందని ఆరోపించారు. ఏపీపీఎస్సీలో విప్లవాత్మక మార్పులు చేసిన ఘనత తమదేనని అన్నారు. తమ హయాంలో నిర్వహించిన ఉద్యోగ నియమకాలపై ఎలాంటి ఫిర్యాదులు, అనుమానాలు రాలేదని స్పష్టం చేశారు.

స్పోర్ట్స్ కోటా లో డీఎస్సీ పరీక్ష లేకుండానే పలువురు ఇష్టుల కు ఉద్యోగాలిచ్చారని, గోల్డ్ మెడలిస్ట్ దుర్గయ్య కు పోస్టింగ్ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. తాము తప్పు చేయలేదు కాబట్టే. తల ఎత్తుకుని ప్రశ్నిస్తున్నామని పేర్కొన్నారు. డీఎస్సీ అక్రమాలపై ప్రధాని, హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశామని జగన్ వెల్లడించారు.

# సారీ నిన్ను పెళ్లి చేసుకోలేను చివరి నిమిషంలో

# హ్యాండ్ ఇచ్చిన పెళ్లికూతురు ఆగిన మ్యారేజ్



**కడప జిల్లా** సారీ.. నిన్ను పెళ్లి చేసుకుంటే మా అమ్మ చని పోతానంటుంది అని ఓ పెళ్లికూతురు హ్యాండ్ ఇవ్వడంతో చివరి నిమిషంలో పెళ్లి ఆగిపోయింది. వివరాల్లోకి వెళ్తే.. . ఏపీలోని వైఎస్‌ఆర్ కడప జిల్లా పులివెందుల పశుసంవర్ధక శాఖలో ఉద్యోగం చేస్తున్న కడపకు చెందిన యువతికి వేంపల్లె మండలంలోని ఓ గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తితో ఏడాది క్రితం పరిచయం ఏర్పడింది. తనకంటే వయసులో చిన్న వాడైన ప్రసాద్‌ను పెళ్లి చేసుకునేందుకు సదరు యువతి సిద్ధపడింది. ఈ క్రమంలో రైతులకు ఇవ్వాల్సిన పశువుల దాణా రెండు బస్తాలు ఎక్కువ ఇచ్చేసరికి, కాబోయే కోడలు చాలా మంచిదని మురిసిపోయిన ప్రసాద్ తల్లిదండ్రులు. నిన్న(బుధవారం) ఉదయం ఇద్దరికీ పెద్దలు పెళ్లి నిశ్చయించారు. నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ వచ్చి రూ.1.50 లక్షలతో ఇరువురు పెళ్లి బట్టలు కూడా కొనుగోలు చేశారు. ప్రసాద్ కుటుంబ సభ్యులు వారం రోజుల నుంచి వీధిలో షామియానా, ఇంటికి లైట్లు వేసి, వాడలో అందరికీ భోజనాలు పెట్టి పెళ్లి వేడుకలు ఘనంగా చేసుకున్నారు. అయితే పెళ్లి ముహూర్తం రోజు మండపానికి ఎప్పుడు వస్తుందో కనుక్కుందామని యువతికి ఫోన్ చేయగా స్పందించలేదు. దీంతో భయపడ్డ ప్రసాద్ కుటుంబ సభ్యులు పదేపదే ఫోన్ చేయగా.. "సారీ" అని మెసేజ్ చేసింది. చివరికి ఫోన్ లిఫ్ట్ చేసి.. నిన్ను పెళ్లి చేసుకుంటే మా అమ్మ చనిపోతానంటుంది అని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి రూ.10 లక్షలు ఖర్చు చేయించిందని, న్యాయం చేయాలని బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. కాగా, సదరు యువతి గతంలో కూడా ఇలాగే రెండు పెళ్లిళ్లు చేసుకుని డబ్బులు వసూలు చేసిందని, ప్రసాద్ బాబాయి కొడుకు నుంచి కూడా రూ.40 వేలు ఖర్చు చేయించిందని పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# సీఎం చంద్రబాబు ఆదర్శ పాలన

## అందిస్తున్నారు ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యక్ష పద్ధతిలో జడ్పీ ఎన్నిక జరగాలంటూ ఏపీ కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఎంపీ శ్రీభరత్ అభినందించారు. విశాఖ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఎంపీ తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు.

గత ప్రభుత్వం చేసిన అరాచకాలు నుంచి రాష్ట్రం ఇంకా పూర్తిగా రికవరీ అవ్వలేదని ఎంపీ అన్నారు. రాష్ట్రంలో మంచి ప్రతిపక్షం లేదని... ప్రతిపక్షంలో ఉన్నవారికి వారి పాత్ర అర్థం కావడం లేదని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో వలన నీటి సమస్య తలెత్తుతో ందన్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని డేటా సెంటర్ల వలన నీటి సమస్య వస్తోందని కొన్ని శక్తులు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. డేటా సెంటర్లు రావడానికి ఇంకా రెండు సంవత్సరాలు సమయం పడుతుందని తెలిపారు. వర్షాలపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. పోలవరం నీటిని విశాఖకు తీసుకువస్తున్నారని, నదుల న్నీ అనుసంధానం అయిన తర్వాత దక్షిణ భారతదేశంలో నీటి సమస్య తగ్గుతుందని ఎంపీ శ్రీభరత్ వెల్లడించారు.

# పరీక్షల వ్యవస్థపై అవగాహన ఉంటే అసెంబ్లీలో

## చర్చకు రండి జగన్‌కు లోకేశ్ సవాల్




**అమరావతి:** పరీక్షల వ్యవస్థపై అవగాహన ఉంటే అసెంబ్లీలో చర్చకు రావాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి లోకేశ్ గురువారం కౌంటర్ ఇచ్చారు. ఏపీపీఎస్సీ, డీఎస్సీ రెండూ ఒకటే అనుకుంటున్నారా అంటూ వైసీపీ అధినేతపై మండిపడ్డారు. అంటే ఏమిటో, ఋజ అంటే ఏమిటో జగన్‌కు తెలియదంటూ వ్యంగ్యంగా అన్నారు. ఆంధ్రప్రదేశ్ పరీక్షల వ్యవస్థపై కనీస అవగాహన లేదంటూ వైఎస్ జగన్ తీరును ఎండగట్టారు.ఈ రెండు పరీక్షలను ఒకే గాటిన కట్టడం, ఒకటే అనుకోవడం జగన్ అవగాహన స్థాయిని తెలియజేస్తోందంటూ ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదంటూ విమర్శించారు.

అధికారంలో ఉన్నప్పుడు డీఎస్సీ నిర్వ హించలేకపోయారు.. ప్రస్తుతం అసెంబ్లీలో చర్చకు రాకుండా జగన్ జగన్ పారిపో తున్నారంటూ చురకలంటించారు.పరీక్షల వ్యవస్థపై అవగాహన లేని వ్యక్తి ఇప్పు డు ప్రశ్నలు లేవనెత్తుతున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేశ్ నిప్పులు చెరిగారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ మధ్య తేడా తెలియని వైఎస్ జగన్‌కు పరీక్షలపై మాట్లాడే అర్హత ఉందా అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఈ మేరకు మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా వేదికగా జగన్‌కు సవాల్ విసిరారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

## హుండీకి రూ 4.94 కోట్లు ఆదాయం



**తిరుమల :** భక్తగ్రేసరుడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమల లో భక్తుల రద్దీ కొనసా గుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో స్వామివారి పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. నిన్న స్వామివారిని మంది భక్తులు దర్శించుకోగా 36,913 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

స్వామివారి దర్శనం కోసం కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్‌లో నిలబడ్డారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.94 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వివరించారు. సుమారు 4.27 లక్షల లడ్డూలను విక్రయించామని, 2.63 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదం అందించామని వివరించారు.

టీటీడీకి హైదరాబాద్‌కు చెందిన వైద్య దంపతుల విరాళం హైదరాబాద్ కు చెందిన డాక్టర్ పి.శిల్పా, డాక్టర్ శ్రీధర్ రెడ్డి దంపతులు టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు బుధవారం రూ.15 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాతలు తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు.

# ఒంగోలులో లిఫ్ట్‌లో ఇరుక్కుని మహిళ మృతి



**పకాశం జిల్లా:** ఏపీలోని ప్రకాశం జిల్లా ఒంగోలులోని మార్కెట్ సెంటర్ సాయి సూర్య అపార్ట్‌మెంట్ లిఫ్ట్ లో ప్రమాదవశాత్తు ఇరుక్కున్న వినీత (50) అనే మహిళ మృతి చెందింది. లిఫ్ట్ నుండి దిగుతున్న సమయంలో గేట్లు వేయకుండానే ఒక్కసారిగా లిఫ్ట్ కిందికి దిగిపోయింది. దీం తో ఆమె ఫ్లోర్, లిఫ్ట్‌కి మధ్యలో ఇరుక్కొని తీవ్ర ంగా గాయపడింది. గమనించిన అపార్ట్‌మె ంట్ వాసులు వెంటనే వినీతను బయటకు తీసి దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది.

# విశాఖలో దారుణం తరగతి

## గదిలో కుప్పకూలిన బాలుడు




**విశాఖపట్నం:** విశాఖలో దారుణం జరిగింది. టీచర్ కొట్టడంతో తరగతి గదిలోనే ఆరేళ్ల బాలుడు ప్రణయ్ తేజ్ కుప్పకూలిపోయాడు. విశాఖ వన్‌టౌన్ ప్రాంతంలోని లిటిల్ గార్డెన్ స్కూల్‌లో ఈ ఘటన జరిగింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన బాలుడిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే బాబు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో అక్కడి నుంచి చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు, బంధువులు స్కూల్ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. హోంవర్క్ చేయలేదని టీచర్ మందలించడంతో పాటు దాడి చేయడం కారణంగానే ప్రణయ్ మరణించాడని బంధువులు ఆరోపిస్తున్నారు. కేజీహెచ్‌లో బాలుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చిన్నారిని కొట్టిన టీచర్‌తో పాటు స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# విషాదం భార్య అంత్యక్రియలు

## జరుగుతుండగానే భర్త మృతి




**నంద్యాల:** జిల్లాలోని ఆత్మకూరులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీరామ్ నగర్‌లో నివాసం ఉంటున్న భార్యాభర్తలు ఒకే రోజు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. అనారోగ్యంతో భార్య లక్ష్మీదేవి మృతి చెందగా.. ఆమె అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలోనే భర్త సుబ్బరాయుడికి గుండెపోటు వచ్చినట్లు సమాచారం. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా.. అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలుస్తోంది. భార్య మృతిని తట్టుకోలేక తీవ్ర మనోవేదనకు గురైన సుబ్బరాయుడు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోవడంతో విషాదం నెలకొంది.జీవితాంతం ఒకరికి ఒకరు తోడుగా నిలిచిన ఆ దంపతులు చావులోనూ తమ అనుబంధాన్ని వీడలేదంటూ స్థానికులు భావోద్వేగానికి గురవుతున్నారు. భార్య మృతితో కుటుంబంలో నెలకొన్న విషాదం నుంచి తేరుకోకముందే భర్త కూడా మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. శ్రీరామ్ నగర్‌లో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

# అనకాపల్లి జిల్లాలో ప్రాజెక్టుకు రిలీఫ్

## స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు




**అమరావతి:** అనకాపల్లి జిల్లాలో చేపట్టనున్న ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఊరట కల్పించింది. ప్రాజెక్టు కోసం భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను మినహాయిస్తూ నిర్ణయం తీసుకుంది. అనకాపల్లిలో 4,950 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్‌కు ఫీజులను మినహాయిస్తూ సర్కార్ జీవో జారీ చేసింది. తొలి దశలో అచ్చుతాపురం, మునగపాక మండలాల్లోని 1,947.225 ఎకరాల భూములకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు వర్తించనుంది. అనంతరం మిగిలిన భూములకు కూడా దశలవారీగా ఈ రాయితీని రెవెన్యూ శాఖ వర్తింపజేయనుంది. అచ్చుతాపురం ప్రాంతంలో క్లీన్ ఎనర్జీ, అణు పరిశోధన, రేడియేషన్ సాంకేతికతపై పరిశోధనలు నిర్వహించే కేంద్రాన్ని దీూ=జ ఏర్పాటు చేయనుంది.

దేశ రక్షణ, ఇంధనం, వైద్య ం, వ్యవసాయం తదితర రంగాల్లో పరిశో ధనల కోసం బీఏఆర్‌సీ ప్రాజెక్ట్ కీలకంగా మారనుంది. భూముల రిజిస్ట్రేషన్‌కు సంబం ధించిన ఫీజుల మినహాయింపుపై భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 285(1) నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# విశాఖపట్నం జూ పార్కు వద్ద రోడ్డు ప్రమాదం

## కానిస్టేబుళ్లకు తీవ్రగాయాలు




విశాఖ: విశాఖపట్నం జూ పార్కు వద్ద పోలీస్ ఎస్కార్ట్ వాహనం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో సుమారు 10 మంది కానిస్టేబుళ్లు గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, పోలీసులు వెంటనే బాధితులను ఆస్పత్రికి తరలించారు. ఇవాళ (గురువారం) ఉదయం 30 మంది సిబ్బందితో ఎస్కార్ట్ బస్సు వెళ్తోంది. అయితే, జూ పార్కు సమీపానికి రాగానే డ్రైవర్ ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయాడు. ఓ కారును తప్పించబోయి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టాడు. అనంతరం రోడ్డుకు అవతలి వైపునకు బస్సు వేగంగా దూసుకెళ్లింది. దీంతో మధురవాడ నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు ముందు భాగం తీవ్రంగా దెబ్బతినగా.. ఐదుగురు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను హుటాహుటిన ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, కానిస్టేబుళ్లు గుడిలోవా విజ్ఞాన్ విహార్ స్కూల్ ఎస్కార్ట్ పార్టీని రిలీవ్ చేసేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అందరికీ ప్రాణాపాయం తప్పడంతో బాధిత కుటుంబాలు ఊపిరి పీల్చుకున్నాయి. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# హైప్ పెంచేస్తున్న సుహాస్ సూరి మండాడి పోస్టర్లు

టాలీవుడ్ యాక్టర్ సుహాస్ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోన్న తమిళ చిత్రం మండాడి సుహాస్ కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న ఈ మూవీలో తమిళ నటుడు సూరి మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. సెల్ఫీ ఫేం మతిమారన్ పుగళేంది డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ సెప్టెంబర్ 10న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నారు.ఇప్పటికే విడుదల చేసిన రషెస్ నెట్టింట హల్ చల్ చేస్తుండగా సుహాస్ బర్త్ డే స్పెషల్ ఒకటి ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. మరోవైపు సెన్సార్




బోర్డు ఈ చిత్రానికి క్లీన్ యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసినట్టు తెలియజేస్తూ సూరి బోటు రైడ్ చేస్తూ అగ్రెసివ్‌గా ఉన్న లుక్‌ను షేర్ చేశారు. ఈ లుక్ మండాడిపై హైప్ పెంచేస్తోంది.తెలుగు రాష్ట్రాల్లో మండాడి థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ టాలీవుడ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ దక్కించుకుంది. దీంతో మండాడి సినిమాపై అంచనాలు మరింత పెరిగిపో తున్నాయి. తీర ప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో స్పోర్ట్స్ డ్రామాగా వస్తోన్న ఈ మూవీలో సుహాస్ సాట్ట పులి రోల్‌లో కనిపిం చబోతున్నాడు. మహిమా నంబియార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ ఇతర కీలక పాత్ర ల్లో నటిస్తున్నారు. ఇన్ఫోటైన్‌మెంట్ తెరకె క్కిస్తోంది.

## శర్వానంద్ భోగి సినిమా విడుదల వాయిదా అసలు కారణం ఇదే




టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, మాస్ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని వాస్తవానికి ఆగస్టు 28న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా చిత్ర యూనిట్ నుంచి వెలువడిన సమాచారం ప్రకారం ఈ సినిమా అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు రావడం లేదు. వీఎఫ్ఎక్స్ పనులకు మరింత సమయం పడుతుండటంతో ఈ సినిమా విడుదలను వాయిదా వేసినట్లు తెలుస్తుంది. సినిమాలోని విజువల్ స్కేల్, పీరియడ్ వరల్డ్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లను ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమంగా తీర్చిదిద్దే ఉద్దేశంతోనే ఈ వాయిదా వేసినట్లు తెలిపారు. వీఎఫ్ఎక్స్ పనులు పూర్తిగా పూర్తయిన తర్వాత కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటించనున్నట్లు స్పష్టం చేశారు. 1960ల నాటి ఉత్తర తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో ఈ బలమైన కథ సాగనుండగా, ఇందులో శర్వానంద్ 'గంగా' అనే అత్యంత ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో ఆయన సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా క్లైమాక్స్ కోసం చిత్రబృందం ఏకంగా 30 రోజుల పాటు సాగిన భారీ యాక్షన్ షెడ్యూల్‌ను ఇటీవల విజయవంతంగా పూర్తి చేసింది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె.రాధామోహన్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

# ఆనంద్ దేవరకొండ ఎపిక్ నుంచి మనసా వాచా మెలోడీ సాంగ్ విడుదల

ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్' నుంచి తాజాగా ఒక అద్భుతమైన మెలోడీ సాంగ్ ప్రేక్షకుల ముం దుకు వచ్చింది. 'మనసా వాచా' అంటూ సాగే ఈ మ్యూజికల్ ట్రీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటూ దూసుకుపోతోంది. ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన మధురమైన బాణీలు ఈ పాటకు



ప్రాణం పోశాయి. వినడానికి ఎంతో ప్రశాంతంగా, హృద్యంగా ఉన్న ఈ గీతాన్ని లెజెండరీ సింగర్ కె.ఎస్. చిత్ర మరియు చరణ్ శ్రీపతి ఎంతో అద్భుతంగా ఆలపించారు. వీరిద్దరి మాయాజాల గళం పాటలోని భావోద్వేగాన్ని మరింత ఎలివేట్ చేయగా, శ్రీహర్ష ఇమాని అందించిన అర్థవంతమైన సాహిత్యం పాటలోని మాధుర్యాన్ని రెట్టింపు చేసింది. ఈ చిత్రంలో ఆనంద్ దేవరకొండ సరసన వైష్ణవి కథానాయికగా నటిస్తుండగా, టాలెంటెడ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్‌గా వస్తున్న ఈ చిత్రం ప్రపం చవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న థియే టర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడు దలైన ఈ మెలోడీ సాంగ్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

## సమాజానికి తప్పుడు సందేశం ఇచ్చే రోల్స్ చేయను నటుడు సిద్ధార్థ్

ప్రముఖ నటుడు సిద్ధార్థ్ తన వైవిధ్యమైన నటనతో ఎప్పుడూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉంటారు. తాజాగా ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'ఆపరేషన్ సఫేద్ సాగర్' వెబ్ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతూ సంచలనం సృష్టిస్తోంది. ఈ సిరీస్‌లో సిద్ధార్థ్ తన అద్భుతమైన అభినయంతో మరోసారి విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ తరుణంలో సినిమాల్లో పాత్రలను ఎంపిక చేసుకునే విషయంలో తాను కచ్చితంగా పాటించే కొన్ని కఠినమైన నియమ నిబంధనల గురించి సిద్ధార్థ్ తాజాగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సినిమాల్లో హీరో అంటే కేవలం గ్లామర్ పాత్రలే కాదని, నటుడిగా తన పరిధులకు తగినట్టుగానే ప్రాజెక్ట్‌లను ఎంచుకుంటానని సిద్ధార్థ్ స్పష్టం చేశారు. ప్రతి సినిమాలోనూ తానే ప్రధాన హీరోగా నటించాలనే మూస పద్ధతిని తాను ఎప్పుడూ నమ్మలేదన్నారు. ఒకవేళ తాను హీరోగా కనిపించని చిత్రాల్లో నటిస్తే, కేవలం ఒక నటు డిగానే ప్రేక్షకులను అలరిస్తానని తెలిపారు. అయితే, పూర్తిగా నెగెటివ్ షేడ్స్ ఉన్న ఒక చెడ్డ పాత్రను పోషించి, ఆ వ్యక్తి తప్పులు చేస్తున్నప్పటికీ అతడే గొప్పవాడని, రియల్ హీరో అని ప్రేక్షకులను భ్రమపెట్టేలా తప్పు దోవ



తొక్కించే పాత్రలను తాను ఎప్పటికీ చేయనని కుండబద్దలు కొట్టారు. ఒకవేళ అలా చేస్తే అది తన వ్యక్తిగత సిద్ధాంతాలకు విరుద్ధం అవుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.అలాగే సినిమాల్లో ఐటెం సాంగ్స్‌లో నటించడంపై సిద్ధార్థ్ తన వ్యతిరేకతను మరోసారి గట్టిగా వ్యక్తపరిచారు.

తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఇప్పటివరకు ఎప్పుడూ ఐటెం సాంగ్స్‌లో భాగం కాలేదని, భవిష్యత్తులోనూ చేయనని ఆయన స్పష్టం చేశారు. ఒక మహిళా నటిని నలుగురు పురుషుల మధ్య ఉంచి, ఆమెను కించపరిచేలా లేదా అసభ్యంగా ప్రవర్తించేలా సాగే ప్రత్యేక గీతాలను తాను తీవ్రంగా వ్యతిరేకిస్తానని ఆయన చెప్పుకొచ్చారు.

## డబ్బుతో నన్ను ఎవరూ కొనలేరు రాజ్‌పాల్ యాదవ్

ప్రముఖ బాలీవుడ్ హాస్యనటుడు రాజ్‌పాల్ యాదవ్ గత కొంతకాలంగా చెక్ బౌన్స్ కేసుల వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తనపై వస్తున్న విమర్శలు, ఆర్థిక ఇబ్బందులు మరియు న్యాయపరమైన వివాదాలపై ఆయన స్పందించారు. సినిమా పట్ల తనకు ఉన్న అనుబంధాన్ని, అంకితభావాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బుతో కొలవలేమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డబ్బుతో నన్ను ఎవరూ కొనలేరంటూ తేల్చిచెప్పారు.2013 నుంచి 2016 మధ్య కాలంలో తలెత్తిన సంక్షోభం వల్ల తాను కోట్లల్లో నష్టాన్ని చవిచూశానని ఆయన తెలిపారు. ఈ చట్టపరమైన చిక్కుల కారణంగా తన వృత్తిపరమైన ప్రయాణానికి తీవ్ర విఘాతం కలిగిందని, విదేశాల్లో జరగాల్సిన కనీసం 50కి పైగా పర్యటనలు, టూర్లను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, అనివార్య పరిస్థితుల వల్ల తన



పారితోషికాన్ని కూడా తగ్గించుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. డబ్బు కంటే కళే తనకు ముఖ్యమని చెబుతూ.. తాను కేవలం సినిమా విద్యార్థినని, నటనలో పరిపూర్ణత సాధించడమే తన లక్ష్యమని రాజ్‌పాల్ యాదవ్ అన్నారు. ఎన్ని కష్టాలు, సవాళ్లు ఎదురైనా ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎప్పటికీ మారలేదన్నారు. విమానాశ్రయాల్లో ప్రతిసారీ వందలాది మంది అభిమానులు వచ్చి తనతో సెల్ఫీలు దిగడమే ప్రజల నుంచి తనకు లభిస్తున్న నిజమైన ఆదరణకు నిదర్శనమని ఆయన తెలిపారు.గతంలో నటుడు రాజ్‌పాల్ యాదవ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'అటా పటా లపట్టా' సినిమా ఆయన కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ చిత్రం కోసం ఆయన పెద్దఎత్తున అప్పులు చేసి భారీ వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టారు. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆయన తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలోనే తలెత్తిన లావాదేవీల వివాదాలు కోర్టుల వరకు వెళ్లాయి. ఈ విఫల ప్రయత్నం కారణంగా తలెత్తిన ఆర్థిక సమస్యలు చెక్ బౌన్స్ కేసులకు దారితీశాయి. దీనికి సంబంధించి పలు వేర్వేరు చెక్ బౌన్స్ కేసుల్లో ఢిల్లీ హైకోర్టు రాజ్‌పాల్ యాదవ్‌ను దోషిగా తేల్చింది. ప్రతి కేసుకు సంబంధించి ఫిర్యాదుదారునికి భారీ మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

## రామ్‌చరణ్, సుకుమార్ 17 మూవీలో ధురంధర్ బ్యూటీ సారా అర్జున్

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ '=జ17'పై టాలీవుడ్‌లో అంచనాలు తారాస్థాయికి చేరుతున్నాయి. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత ఈ క్రేజీ కాంబో మరోసారి రిపీట్ అవుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో చిత్రంలో హీరోయిన్ ఎంపికకు సంబంధించి సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది.'ధురంధర్' చిత్రంతో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ సారా అర్జున్.. రామ్ చరణ్ సరసన ప్రధాన నాయికగా నటించనున్నట్లు సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. మైత్రి మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి

## వెళ్లవే పేదరికం ఇక్కడే ఇల్లరికం అల్లరి నరేష్ కొత్త సినిమా నుంచి క్యాచీ సాంగ్ విడుదల




కామెడీ చిత్రాల కథానాయకుడిగా తనదైన ముద్ర వేసుకున్న అల్లరి నరేష్, మరోసారి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడానికి సిద్ధమయ్యారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ ఫన్ ఎంటర్‌టైనర్ 'రంభ ఊర్వశి మేనక'. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, సెప్టెంబర్ 4న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయడానికి చిత్ర బృందం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా ఈ చిత్రం నుంచి రెండో పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'బ్యాడ్ టైమ్ బ్యాండ్ బాజా' అంటూ సాగే ఈ పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.పాటలోని సాహిత్యం సినిమా కథా నేపథ్యానికి అద్దం పట్టేలా ఉంది. 'వెళ్ళవే పేదరికం.. ఇక్కడే ఇల్లరికం' అంటూ సాగే ఈ లిరిక్స్, సినిమాలో ఉండబోయే హాస్య సన్నివేశాల గురించి ఒక చిన్న హింట్ ఇస్తున్నాయి. చంద్రమోహన్ చింతా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అల్లరి నరేష్ తనదైన కామెడీ టైమింగ్‌తో మరోసారి మెప్పించబోతున్నారు. ఈ సినిమాలో ఆయన సరసన సురభి హీరోయిన్‌గా నటించగా, వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కామెడీతో పాటు వినోదాత్మక అంశాలు పుష్కలంగా ఉన్న ఈ సినిమా, ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరిస్తుందని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. వరుస సినిమాలతో బిజీగా ఉన్న నరేష్, ఈసారి బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తారో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఆషికీ 2 హీరోతో రొమాన్స్ బాలీవుడ్‌కి భాగ్యశ్రీ భోర్సే



దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనదైన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి భాగ్యశ్రీ భోర్సే బాలీవుడ్‌లో జాక్‌పాట్ కొట్టారు. 'ఆషికీ 2' ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్ సరసన ఆమె కథానాయికగా నటించేందుకు రంగం సిద్ధమైంది. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు మిలప్ జవేరి తెరకెక్కించనున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలు ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయిప్రముఖ నిర్మాణ సంస్థ టి-సిరీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. గత నెలలో అధికారికంగా ప్రకటించిన ఈ చిత్రం, పూర్తి స్థాయి ఇంటెన్స్, వయొలెంట్ అండ్ మ్యూజికల్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మిలప్ జవేరి తనదైన శైలిలో హై-పిచ్ రొమాంటిక్ డ్రామాగా ఈ సినిమాను మలచనున్నారు. ఇందులో ఆదిత్య రాయ్ కపూర్ ఎమోషనల్ అండ్ లేయర్డ్ ఉన్న వైవిధ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో కథానాయికగా భాగ్యశ్రీ భోర్సేను ఖరారు చేశారని, త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమై 2027లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

## బాక్సాఫీస్ వద్ద చిన్న సినిమా సంచలనం స్లీపర్ హిట్‌గా నిలిచిన హుషారు పిట్టలు




కంటెంట్ బలంగా ఉంటే చిన్న సినిమా అయిన పెద్ద విజయం సాధిస్తుందనే నానుడి టాలీవుడ్‌లో మరోసారి నిజమైంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ప్రేక్షకులు థియేటర్లకు వెలువెత్తుతున్న తీరు చూస్తుంటే సినిమా రంగంపై వారి ప్రేమాభిమానాలు ఏపాటివో స్పష్టమవుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణే 'హుషారు పిట్టలు' చిత్రం. ఎలాంటి పెద్ద అంచనాలు లేకుండా, కొత్త నటీనటులతో తెరకెక్కిన ఈ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని వసూళ్లతో దూసుకుపోతోంది.కొత్త సినిమాలను ఆన్‌లైన్‌లో స్ట్రీమ్ చేయడంభారీ తారాగణం లేకపోయినా, కేవలం సహజమైన కథాకథనాలు, ఆకట్టుకునే నటన మరియు పాజిటివ్ మౌత్ టాక్‌తో ఈ చిత్రం ఇప్పటికే రూ. 4 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. ఎలాంటి కలెక్షన్ల లోటు లేకుండా, స్థిరమైన వసూళ్లతో లాభాల బాటలో పయనిస్తుండటం ఈ చిత్ర ప్రత్యేకత. మంచి కథాబలం ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ నిరాశపరచరని ఈ సినిమా మరోసారి నిరూపించింది. ఈ ఏడాది టాలీవుడ్‌లో అంచనాలను తలకిందులు చేస్తూ సరికొత్త 'స్లీపర్ హిట్'గా 'హుషారు పిట్టలు' నిలిచింది. చిన్న సినిమాలకు ప్రేక్షకులు ఇస్తున్న ఈ అఖండ ఆదరణ, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోగాత్మక చిత్రాలు రావడానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.